ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ నేత రూ.లక్ష విరాళం



లక్ష విరాళాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నేత తట్టు విశ్వనాథ్ యాదవ్

కోహీర్, ఆగస్టు10: జహీరాబాద్ మండలంవంటలగడ్డతండాలో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ సోదరుడు తట్టు విశ్వనాథ్‌యాదవ్ శనివారం లక్ష రూపాయల విరాళం అందజేశారు.అడిగిన వెంటనే ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్ నేతలకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. పదో తరగతిలో పది జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థి వడ్ల శ్రీకాంత్ తండ్రి రాజు చనిపోవడంతో అతడిని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదివిస్తుండడం విశేషం. మోతీరామ్, సురేశ్, రాంశెట్టి, రాజు, జగన్నాథం, మహేశ్, శ్రీనివాస్, అశోక్, ప్రభు, నారాయణ, తట్టుసుభాశ్, మల్లేశం, స్వామిదాస్, ప్రభాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

చండీ హోమం నిర్వహిస్తున్న భక్తులు

కోహీర్, ఆగస్టు10: మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులో పునర్నిర్మించిన మైసమ్మ దేవాలయంలో శనివారం విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో వేదపండితులు మహా చండీహోమం, కలషపూజ, ధాన్యాదివాసం, పుష్పశయ్యాదివాసం చేపట్టారు. ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, బోనాల ఊరేగింపు నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ కోరారు.

రీజినల్ రింగ్‌రోడ్డు భూసర్వే ఆపాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్

సదాశివపేట, ఆగస్టు 10 : ప్రభుత్వం చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్డు భూ సర్వేను వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పెద్దాపూర్, కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్ శివారులో పోలీసులను పెట్టి బలవంతంగా ట్రిపుల్‌ఆర్ భూసేకరణ చేయడం దుర్మార్గమన్నారు. రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తారో చెప్పకుండా అధికారులు ఇష్టానుసారంగా సర్వే చేయడం సరైందికాదన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టపరిహారం చెల్లించాలని, భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, నాయకులు రమేశ్‌గౌడ్, యేసోబు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

నల్లవల్లిలో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న ఏఈ రవీందర్

గుమ్మడిదల,ఆగస్టు10: విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని నల్లవ్లి, కొత్తప్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. విద్యుత్ సమస్యలపై నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్‌రెడ్డి

బొల్లారం, ఆగస్టు 10: మున్సిపాలిటీ పరిధిలోని 7, 9 వార్డుల్లో చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మున్సిపల్ సాధారణ నిధులతో అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు బీరప్ప, సతీశ్, ఏఈఈ కిష్టయ్య, సిబ్బంది ప్రశాంత్, స్థానికులు కాంతారావు, జనార్దన్, తిరుపతి పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

రంసాన్‌పల్లిలో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

అందోల్, ఆగస్టు 10: అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మంచి మనస్సును చాటుకున్నారు మండలంలోని రంసాన్‌పల్లి గ్రామస్తులు. 25 ఏండ్ల క్రితం రాములమ్మ(75) అనే వృద్ధురాలు గ్రామానికి వచ్చింది. గ్రామంలో ఉంటూ ఎవరు పెడితే వాళ్ల దగ్గర తింటూ జీవించేది. శనివారం అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తులు విరాళాలు వేసుకుని అంత్యక్రియలు నిర్వహించారు.

పలు షాపుల్లో చోరీలు

సీసీ టీవీలో చిక్కిన దొంగ

పటాన్‌చెరు, ఆగస్టు 10: పటాన్‌చెరు పట్టణంలోని పలు దుకాణాల్లో శుక్రవారం అర్ధరాత్రి దొంగతనాలు జరిగాయి. షాపుల యజమానులు, సిబ్బంది వివరాల ప్రకారం... పటాన్‌చెరు పట్టణంలో జాతీయ రహదారిపై, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని షెటర్లలో అర్ధరాత్రి దొంగలు పడ్డారు. ఇనుప కడ్డీలతో షెట్టర్లను పైకి లేని జ్యూస్ షాపులోకి వెళ్లి క్యాష్ కౌంటర్‌లోని రూ. 12,500 ఎత్తుకెళ్లారు. దొంగతనం దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. డాక్టర్ చాయ్ హోటల్ షెట్టర్‌ను బలవంతంగా పైకి లేపి క్యాష్‌కౌంటర్‌లోని దాదాపు రూ. 5వేలు తీసుకున్నారు. యజమాని ఏటీఎం కార్డులు, క్రెడిట్ కార్డులు దొంగలు తీసుకెళ్లారు. ఆ తర్వాత సమీపంలోని కొరియర్ షాపులోనూ దొంగలు పడ్డారు. అక్కడ ఉన్న స్మార్ట్‌ఫోన్‌ను దొంగిలించారు. షాపుల వద్దకు ఇద్దరు రావడం సీసీ కెమెరాల్లో స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ మేరకు షాపుల యజమానులు పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఫైలేరియా నిర్మూలనకు కృషిచేద్దాం

పటాన్‌చెరు: మాట్లాడుతున్న సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

బొల్లారం: పరిశ్రమల ప్రతినిధులకు మాత్రలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి

- సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

పటాన్‌చెరు, ఆగస్టు 10: ఫైలేరియా నిర్మూలనకు కృషిచేద్దామని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని జ్యోతిబాపూలే బీసీ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జాతీయ ఫైలేరియా,నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గాయత్రిదేవితో కలసి అదనపు కలెక్టర్ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూల మాత్రలను విద్యార్థులకు అందజేశారు. ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫైలేరియాను సమూలంగా పారదోలుదాం

బొల్లారం, ఆగస్టు 10: దోమ కాటుతో వచ్చే ఫైలేరియాను సమూలంగా పారదోలుదామని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పారిశ్రామికవాడలోని థర్మల్ సిస్టమ్స్ పరిశ్రమలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ ఫైలేరియా నివారణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... ఫైలేరియాను నిర్మూలించేందుకు అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్ నిర్మలారెడ్డి, డాక్టర్లు భవాని, కార్తీక్, ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనందరావు, ప్రధాన కార్యదర్శి రాయుడు, వైద్య సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్, కార్మికులు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం...

అనంతరం ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం అనే నినాదం 2024'లో చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి పాల్గొని పరిశ్రమల ప్రతినిధులతో కలిసి మొక్కనాటి నీరు పోశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్‌రావు, ప్రధాన కార్యదర్శి రాయుడు, పరిశ్రమల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

నులిపురుగుల మందులు పంపిణీ

గుమ్మడిదల: కానుకుంటలో పరిసరాలను పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

గుమ్మడిదల,ఆగస్టు10: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, కానుకుంట పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో వైద్యసిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి మధుకర్, డాక్టర్ ప్రత్యూష, ఎంపీహెచ్ వో శ్రీనివాస్‌రావు ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో మాత్రల పంపిణీ

పటాన్‌చెరు, ఆగస్టు 10: పటాన్‌చెరు డివిజన్ 113లో ఫైలేరియా నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మెట్టు కుమార్‌యాదవ్ ప్రారంభించారు. పటాన్‌చెరు పట్టణంలో కార్పొరేటర్ నివాసం వద్ద సమీప ఇండ్లలోని ప్రజలకు ఉచితంగా ఫైలేరియా, నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో జైపాల్, ప్రకాశ్, జనార్దన్‌రెడ్డి, విశ్వనాథం, మతిన్, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ అజ్మత్, ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఆశ వర్కర్లు ఆదిలక్ష్మి, కీర్తి, సుధా పాల్గొన్నారు.

జిన్నారం మండలంలో

జిన్నారం, ఆగస్టు 10 : మండలంలోని కొడకంచి, కిష్టయ్యపల్లి, పారిశ్రామికవాడల్లో ఫైలేరియా నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ప్రకాశ్ చారి, శివరాజ్, మాజీ ఎంపీటీసీలు జనాబాయి, వడ్డె కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ అభిలాష్‌గౌడ్, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం: ఫైలేరియా నివారణ మాత్రలను పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

పటాన్‌చెరు: ఫైలేరియా నివారణ మాత్రలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

రామచంద్రపురం: మున్సిపల్ సిబ్బందికి మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది, పక్కన కమిషనర్ సంగారెడ్డి

జహీరాబాద్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కోహీర్, ఆగస్టు10: జహీరాబాద్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 13మందికి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందజేశారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 13మందికి రూ.3.4500లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల కోసం తమకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తట్టునారాయణ, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, పెంటారెడ్డి, మాశ్చేందర్, మోహన్‌రెడ్డి, అబ్రహం, పర్వేజ్, విజయ్, ఇస్మాయిల్, శంకర్, వాహిద్‌అలీ, అమిత్‌కుమార్, విజయ్‌రాథోడ్ పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నేత ఆదర్శ్‌రెడ్డి బర్త్‌డే

బీఆర్ఎస్ నేత ఆదర్శ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రపురం, ఆగస్టు 10: రామచంద్రపురం బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకుడు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ బస్తీ దవాఖాన ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ నాయకులు, కాలనీ సొసైటీ సభ్యులు, కార్యకర్తలు, చిన్నారుల సమక్షంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ సొసైటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

దేవాలయాల నిర్మాణాలకు అండగా ఉంటా

పటాన్‌చెరు, ఆగస్టు 10: దేవాలయాల నిర్మాణాలకు అండగా ఉంటానని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలో కృషి డిఫెన్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం ఇవ్వండి

వట్‌పల్లి, ఆగస్టు 10: గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవచేశానని, తన సేవలను గుర్తించి వట్‌పల్లి ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని ఆపార్టీ సీనియర్ నాయకుడు, గట్‌పల్లి మాజీ సర్పంచ్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖల మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి విన్నవించారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల వేంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చింతా సాయినాథ్

సదాశివపేట, ఆగస్టు 10 : మండల పరిధిలోని కంబాలపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వంగపల్లి మల్లేశ్ తల్లి లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, బీఆర్ఎస్ నాయకుడు చింతా సాయినాథ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శ్రీహరి, బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు నరేశ్‌గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సలాఉద్దీన్, నాయకులు యాదవరెడ్డి, నర్సింహులు, శివకుమార్ ఉన్నారు.

రైతుల సమస్యలపై పోరాటం



రత్నాపూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గొల్ల భాస్కర్

న్యాల్‌కల్, ఆగస్టు 10: రైతుల సమస్యలపై పోరాటం చేస్తామని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గొల్ల భాస్కర్, విజేంధర్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివాజీరావు పాటిల్ స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి పిలుపు మేరకు శనివారం మండలంలోని రత్నాపూర్‌లో రైతు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు పంటరుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని డప్పూర్, వడ్డి, మల్గి గ్రామ శివారులో ఫార్మా సిటీ ఏర్పాటు చేసేందుకు చేపట్టిన భూ సర్వేను వెంటనే నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు శ్రీనివాస్‌గుప్తా, ఓంకార్‌యాదవ్, అడివిరెడ్డి, కాశీనాథ్, మల్లేశం, పురుషోత్తంరెడ్డి, విజయ్ పాటిల్, వీర్‌శెట్టి, రాజు పాల్గొన్నారు.

గుంతమర్పల్లిలో

ఝరాసంగం, ఆగస్టు 10 : రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను మోసం చేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు బంటు విశ్వనాథం విమర్శించారు. శనివారం మండలంలోని గుంతమర్పల్లిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి పిలుపు మేరకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో సంతకాల సేకరణ చేపట్టారు. బీజేపీ మండల నాయకులు యాదవరెడ్డి, పుండరీకం, అశోక్, నర్సింహులు, పరశురామ్, శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి, చంద్రప్ప, మారుతి, శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ మండలంలో కేంద్ర బృందం పరిశీలన

భగీరథ నీటి నాణ్యతను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

న్యాల్‌కల్, ఆగస్టు 10: మండలంలోని పలు గ్రామాల్లో శనివా రం కేంద్ర జలజీవన్ మిషన్ బృందం సభ్యులు పర్యటించారు. న్యాల్‌కల్, వడ్డి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మిష న్ భగీరథ నీటి నాణ్యతను పరిశీలించి వివరాలు సేకరించారు. ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని కేం ద్రం బృందం సభ్యులు నవీన్‌కుమార్, ప్రేమ్‌సాగర్ తెలిపారు. వారి వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సాబేర్‌హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బడంపేటలో లక్ష బిల్వార్చన

కోహీర్, ఆగస్టు10: మండలంలోని బడంపేట రాచన్నస్వామి దేవాలయంలో శనివారం శ్రావణ మాసోత్సవాలను పురస్కరించుకొని శివలింగానికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. శివుడి పేరున ఉన్న సహస్ర నామాలను పఠిస్తూ స్వామివారికి బిల్వ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలు పెంచాలి

గుమ్మడిదల,ఆగస్టు10: మానవమనుగడకు మొక్కలు పెంచాలని మండల ప్రత్యేకాధికారి అఖిలేశ్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మండలంలోని అన్నారంలో శనివారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ఉమాదేవి, జీపీ కార్యదర్శి సంగీత, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్. మధుకర్, ఆశవర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

శివ పంచాక్షరీ జప యజ్ఞాన్ని జయప్రదం చేయాలి

కంగ్టి, అగస్టు 10: శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా సంగారెడ్డి ఫసల్‌వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వారు స్థానిక సిద్ధేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేస్తున్న శివ పంచాక్షరీ జపయజ్ఞాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకుడు దారం సంజయ్‌గుప్తా శనివారం కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధేశ్వరాలయ ఆవరణలో మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు మహేశ్వర సిద్ధాంతి శర్మ ప్రారంభిస్తారని, శివపంచాక్షరీ ఉత్సవాలు 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంటకు ముగుస్తాయన్నారు. ఆలయ ఆవరణంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చిత్తడిగా పాఠశాల ఆవరణం

కంగ్టి, అగస్టు10: గిరిజన విద్యార్థులు సైతం ఉన్నత విద్యనభ్యసించాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంగ్టిలో రూ.4కోట్లతో గురుకుల పాఠశాల నిర్మించింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండగా పాఠశాల ఆవరణం బురదమయంగా మారింది. దీంతో విద్యార్థులు, టీచర్లు ఇబ్బందులకు గురవుతున్నారు.

వికసించిన బ్రహ్మకమలం

సదాశివపేట, ఆగస్టు 10 : మండలంలోని కొల్కూర్ గ్రామానికి చెందిన ఈటెల రవీందర్ ఇంట్లోని చెట్టుకు శుక్రవారం రాత్రి బ్రహ్మకమలం పూలు పూశాయి. దీంతో కుటుంబసభ్యులు, చుట్టు పక్కల మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

శ్వేతకు డాక్టరేట్

సదాశివపేట, ఆగస్టు 10 : సదాశివపేట పట్టణానికి చెందిన సిలివేరి శ్వేత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నది. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో పవర్ సర్క్యూట్స్ ఫర్ ఎండెడ్ అండ్ వీఎల్ఎస్ఐ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు శ్వేతకు ఓయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. సదాశివపేటకు చెందిన పెంటయ్య, అమృతల కూతురు శ్వేత పట్టణంలోని రవీంద్రమోడల్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్ నాగార్జున డిగ్రీ కళాశాల సంగారెడ్డి, బీటెక్ (ఈసీఈ)స్టాన్లీ ఇంజినీరింగ్ కళాశాల ముత్తంగి, పోస్టుగ్రాడ్యువేషన్ ఎంఈ ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాలలో చదివింది. శ్వేత డాక్టరేట్ సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు.